మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# పాలమూరు నుంచే శ్రీకారం

- నేడు కోస్గికి సీఎం రేవంత్‌రెడ్డి
- అట్టహాసంగా నాలుగు పథకాల అమలుకు అంకురార్పణ
- ఎకరానికి రూ.12వేలు నేటి నుంచే జమ..
- ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లాంఛనంగా ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:** మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు ప్రభత్వం రంగం సిద్ధం చేసింది. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు పాలమూరు నుంచి అంకురార్పణ జరగనున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచేతులమీదుగా ఆదివారం కోస్గిలో నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు.

**నేడు చంద్రవంచకు సీఎం..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివారం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా (కొడంగల్ నియోజకవర్గం) లోని కోస్గి మండలంచంద్రవంచ గ్రామంలో అట్టహాసంగా ప్రారంభించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం మధ్యాహ్నం 12.50గంటలకు హెలీక్యాప్టర్ ద్వారా కోస్గికి చేరుకుంటారు. 1.15గంటల నుంచి 2.15గంటల వరకు జరిగే బహిరంగ సభలో పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. సాయంత్రం 4గంటలకు కోస్గి నుంచి తిరిగి హెలీక్యాప్టర్‌లో హైదరాబాద్‌కు పయనమవుతారు.

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహ లక్ష్మీ (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటుఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. నేడు మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు సర్కార్ రంగం సిద్ధం చేసింది.

**రేషన్ కార్డులు..**

ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించిందని చెప్పవచ్చు. కొత్త రేషన్ కార్డులను అర్హులకు నేడు సీఎం చేతుల మీదుగా జారీ చేయనున్నారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. ఇందు కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది సర్కార్. దీంతో అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటితో పాటు పాత రేషన్ కార్డు మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన అందరికీ ఆహార భద్రతా కార్డులను అందించనుంది సర్కార్.

**రైతు భరోసా..**

రైతు భరోసాపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఎట్టకేలకు నేడు పథకాన్ని సీఎం ప్రారంభించనున్నారు. అయితే ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు ఏడాదికి రూ 15వేలు ఇస్తామని ప్రకటించారు. అయితే విడుత మాత్రం ఎకరానికి రూ.12వేలు అందజేసుందుకు నిర్ణయం తీసుకున్నది. తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించాలని సర్కార్ నిర్ణయించింది. సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే పెట్టబడి సాయం కింద ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.12 వేలు అందించనుంది.





## ఉమ్మడి జిల్లాలో నాలుగు పథకాలకు గ్రామ సభల్లో అందిన దరఖాస్తులు

| జిల్లా | ఇందిరమ్మఇండ్లు | రేషన్ కార్డులు | రైతు భరోసా | ఆత్మీయ భరోసా |
|---|---|---|---|---|
| మహబూబ్‌నగర్ | 17384 | 33913 | 699 | 2580 |
| నాగర్‌కర్నూల్ | 8975 | 21012 | 543 | 3038 |
| నారాయణపేట | 35574 | 17386 | 3811 | 4594 |
| వనపర్తి | 10708 | 17650 | 343 | 3225 |
| జోగుళాంబ గద్వాల | 10995 | 23197 | 910 | 7105 |

ఇందుకోసం ఈనెల 20వరకు సర్వే నిర్వహించిన అధికారులు.. సాగుకు అనుకూలం కాని భూముల లిస్టును గ్రామ పంచాయతీల్లో ఉంచారు. నేడు రైతు భరోసాకు అర్హులైన వారి ఖాతాల్లోకి డబ్బులు జమకానున్నాయి.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

భూమి లేని రైతు కూలీలకు రూ.12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొత్తాన్ని ఏడాదికి రెండు విడతల్లో అందజేయనున్నది. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులుగా ఉండనున్నారు. ఈ పథకం కూడా ఆదివారం నుంచి మొదలు కానుంది.

**ఇందిరమ్మ ఇండ్లు:** ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని –మిగతా4లో..

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**నారాయణపేట టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కోస్గి మండలం, చంద్రవంచ గ్రామంలో ఆదివారంతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కొత్త పథకాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా డిఎస్పీ ఎన్. లింగయ్య, జిల్లా అధికారులు చంద్రవంచ గ్రామ శివారులో హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి, బందోబస్తు ఏర్పాట్ల గురించి పోలీసు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐలు దస్రు నాయక్, రామ్‌లాల్, రాజేందర్ రెడ్డి, ఎస్ఐ బాలరాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

## దేశ భవిష్యత్తు ఓటరు చేతిలో..

- ప్రతి ఒక్కరూ తప్పనిసరి ఓటు హక్కును నమోదు చేసుకోవాలి : నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :** భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నదని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ నుంచి సత్య నారాయణ చౌరస్తా వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు - మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తర్వాత సత్యనారాయణ చౌరస్తాలో విద్యార్థులంతా మానవహారంగా ఏర్పాటు చేయగా, ఆర్డీవో రామచందర్ నాయక్ ర్యాలీలో పాల్గొన్న వారందరిచేత ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. 2023, 2024 సంవత్సరాలలో ఎన్నికల ప్రక్రియ కొనసాగిందన్నారు.



మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

ప్రతీ సంవత్సరం జిల్లాలో స్పెషల్ సమ్మర్ రివిజన్ నిర్వహించి చనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించి, కొత్త ఓటర్ల పేర్లు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. నాన్ ఎలక్షన్ సిజన్‌లోనూ ప్రతీ ఏటా ఓటరు జాబితాలను అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు. కేవలం ఎన్నికలకు ముందే జాబితాలో చేర్పులు మార్పులు చేయడంతో పొరపాట్లు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25న అవగాహన కల్పించడానికి జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. ఎస్ డబ్లూ ఈ ఈ పీ (స్వీప్) కార్యకలాపాలలో భాగంగా పాఠశాల కళాశాలల స్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచనపోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో ఓటింగ్‌శాతం తక్కువ నమోదు అవుతుందన్నారు. గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం తగ్గిందని చెప్పారు. యువ ఓటర్లు, సీనియర్‌సిటిజన్‌ల ఓట్లు పెరగాలన్నారు. అందుకోసం అధికారులు ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి ఓటు –మిగతా4లో..



సీనియర్ ఓటర్లను సన్మానించిన కలెక్టర్

## ముగిసిన న్యాక్ బృందం పర్యటన

◆ వసతులు,సౌకర్యాలు బాగున్నాయి : న్యాక్ చైర్మన్ రామశంకర్ దూబే



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో మూడు రోజుల న్యాక్ బృందం పర్యటన ముగిసింది.మెయిన్ క్యాంపస్‌లో యూనివర్సిటీ పీజీ, ఫార్మసీ కాలేజీ, కాలేజ్ ఆఫ్ఎడ్యుకేషన్‌తో పాటు పియు పరిధిలోని వనపర్తి పీజి సెంటర్, కొల్లాపూర్ పీజీ సెంటర్,గద్వాల పిజి సెంటర్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిట్ మీటింగ్‌లో న్యాక్ చైర్మన్ రామశంకర్ దూబే మాట్లాడుతూ యూనివర్సిటీలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, మీఆతిథ్యం బాగుందని, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయని, మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని, విద్యార్థులతో, సిబ్బందితో ముఖాముఖి చర్చల్లో జరిపామని,పది రోజుల్లోరిజల్ట్స్ వస్తుందని అన్నారు. ఉపకులపతి ఆచార్య జిఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాక్ బృందం ఇచ్చిన సూచనలు, సలహాలు పాటిస్తామని, వచ్చే ఐదేళ్లలో తెలంగాణలో పాలమూరు యూనివర్సిటీని అగ్ర గామిగా నిలుపుతామని, మంచి గ్రేడ్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్పమాట్లాడుతూ న్యాక్ కమిటీ తేదీలు ప్రకటించినతరువాత తక్కువ సమయంలో అన్నిఏర్పాట్లు చేసిన బోధన,బోధనేతర సిబ్బందికి ధన్యవాదములు అని,ముఖ్యంగా హాస్టల్లో ఉన్న వర్కర్స్ సంక్రాంతి సెలవులను సైతం త్యాగం చేసి పని చేశారని, వచ్చే ఐదేళ్లలో యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం కమిటీ వాళ్లు ఈ మూడు రోజుల పర్యటన వివరాలను రిపోర్టు రూపంలో సిద్ధం చేసి, వీసీకిరిజిస్ట్రార్‌కు సమర్పించారు. కార్యక్రమంలో కమిటీమెంబర్లు ఆశుతోష్ కుమార్, అన్నస్వామి, నారాయణమూర్తి, కేకేఅగర్వాల్, మల్లైదాసు, జయశ్రీ, ఐక్యూఆర్‌సి డైరెక్టర్ డా.మధుసూదన్‌రెడ్డి, అధికారులు, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్సు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 43 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

- అభివృద్ధి పనులలో ఎలాంటి బేధాభిప్రాయాలు ఉండవు : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- 33 వార్డులల్లో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే



14 వార్డులో డ్రైనేజీ, సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి జనవరి 25 ప్రభాతవార్త :** దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో 43 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి శనివారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని శంకుస్థాపనలు చేశారు. మొదట పట్టణంలోని బాలానగర్ ఎర్రగుట్ట కాలనీలో సీసీ రోడ్డు పనులకు స్థానిక కౌన్సిలర్లతో కలిసి, సిసి రోడ్లకు, కమ్యూనిటీ హాల్లో కోసం, మురికి కాలువల నిర్మాణం, పదవ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తాగునీటి బోరోను ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులలో ఎలాంటి బేధాభిప్రాయాలు ఉండవని పార్టీల కతీతంగా అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని 33 వార్డులలో వార్డు వార్డుకు తిరుగుతూ ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. ప్రతి వార్డులోని ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని, వీధి దీపాలు తాగునీటి సౌకర్యం, లాంటి మౌలిక కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా వార్డులోకి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు శాలువాలతో, పూలమారలతో సన్మానించుకున్నారు. మక్కాను సందర్శించుకుని వచ్చిన 6 వ వార్డుకు చెందిన లియాకత్ అలీని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. అదే విధంగా రామాలయం సమీపంలోని 27వ వార్డుకు చెందిన బయ్య శేఖర్ చాట్ బండారు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసుస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, 33 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలి
- దేశ భవిషత్తు ఓటర్ల చేతిలో ఉన్నది
- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల జనవరి 25 ప్రభాతవార్త :** దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కాంప్లెక్స్ నుండి కృష్ణవేణి చౌక్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీకి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో అధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు - మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి,ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. మీ అభిప్రాయం ప్రభుత్వానికి చేరాలంటే, పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే, ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించాడం జరిగింది. ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు. ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చు, అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 17 ఏళ్లు నిండినవారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని అన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ప్రదేశంలో ఓటింగ్ అందుబాటులో ఓటు హక్కును అందరికీ చేరువ చేయడానికి ప్రభుత్వం దూర ప్రాంతాలు, దీవులు, లేదా అందుబాటులోకి రానివంటి ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని గుర్తుచేశారు. జిల్లాలోని గుర్రం గడ్డ గ్రామం వంటి దివి ప్రాంతాల్లోకి బోట్ లైన్ల ద్వారా ఓటర్లను చేరుకోవడం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఇంత కృషి చేస్తున్నా, పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడంలేదు, పల్లెల్లో ఓటింగ్‌శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మీరు ఎక్కడ ఉన్నాఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ, అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి, తమ ఓటు హక్కును వినియోగించడం –మిగతా4లో..



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

## అట్టహాసంగా నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం

- సంక్షేమ పథకాల అమలుకు నేడు శ్రీకారం
- ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్)కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లాకలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్లు పి.అమరేందర్, దేవసహాయం, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు,గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు సరిపడినన్ని కుర్చీలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని అధికారులను జిల్లాకలెక్టర్ ఆదేశించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో,రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికిగాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం –మిగతా4లో..



అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## కొండనాగుల పాఠశాల ఉపాధ్యాయుడు సస్పెండ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జనవరి 25 ప్రభాతవార్త:** నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలంలోని కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిని చెప్పుతో కొట్టిన ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డిని విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి 9వ తరగతి విద్యార్థినిని చెప్పుతో కొట్టిన ఘటన వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రసారమైన సంఘటనపైరాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డిజరిగిన ఘటనపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ, ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్‌కుమార్‌కు ఫోన్ ద్వారా మోఖిక ఆదేశాలు జారీ చేయడంతో బల్మూరు మండల విద్యాధికారి నివేధిక ఆధారంగా ఆంగ్ల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ నాగర్ కర్నూల్ డిఇఓ రమేష్ కుమార్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, జనవరి 25 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి కార్యాలయంలో శనివారం గౌరవ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై. ఈ సందర్భంగా పట్టణంలో పారిశుధ్యంపై, మంచినీటి సరఫరాపై, కార్యాలయం నిర్వహణ అవసరమైన పనులను చేయించుటకు తీర్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటిలోని అన్ని రంగాల్లో అభివృద్ధికి నా వంతు కృషి ఉంటుందన్నారు. కౌన్సిలర్‌ల పదవి కాలం నేటితో ముగుస్తుంది. కాబట్టి వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమావేశం అనంతరం మున్సిపల్ సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి, మున్సిపల్ సిబ్బందితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహ్మద్ షేక్, వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విచారణ పారదర్శకంగా నిర్వహించాలి

**నేరస్తులకు శిక్షపడే విధంగా పనిచేయాలి : ఎస్పీ డి. జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త:** కేసుల విచారణ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని నేరస్తులకు శిక్ష పడే విధంగా చూడాలని ఎస్పీ జానకి అధికారులను ఆదేశించారు. మహబూబ్నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో డీఎస్పీ, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సి,ఎస్టీ, యుఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోస్కో కేసులపరిష్కారం, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులపై నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. డీఎస్పీ, సిఐల స్థాయిలో రివ్యూ చేసిప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లోని కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సి, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్‌ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్‌ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. –మిగతా4లో..

# విద్యానిధికి విరాళాలు

▸▸ ముందుకొస్తున్న దాతలు ▸▸ ఎమ్మెల్యే యెన్నం ఆశయానికి అడుగులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత చదువులే లక్ష్యంగా స్థాపించిన మహబూబ్నగర్ విద్య నిధికి మంచి స్పందన లభిస్తున్నది. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ గూడవారి సంఘాల సంస్థ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రిషి విద్యాసంస్థలు ఇలా ఒక్కరూ తమకు తోచినంతగా విరాళం అందజేశారు. ఇదే క్రమంలో శనివారం తమ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని పలు పలువురు విద్యానిధికి విరాళాలు సమర్పించారు. ఆర్టీక్యూ న్యూస్ ఎండి రమాకాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి మహబూబ్ నగర్ విద్యానిధికి రూ. 51 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విద్యానిధికి చేయూత ఇస్తున్నందుకు రమాకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులను వారి సోదరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరి శ్రీకాంత్‌రెడ్డి, నవకాంత్‌రెడ్డి, రజినీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత పాలమూరులోని వార్డు నెంబర్ 11లో కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.రమేష్ సోదరుడుశివరాం కుమార్తె షల్పిక మొదటిపుట్టిన రోజును పురస్కరించుకుని మహబూబ్‌నగర్ విద్యా నిధికి రూ. 11,100 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షిల్పికను ఆశీర్వదించిశివరామ్‌నుఅభినందించారు. అనంతరంయాదయ్యను ఘనంగా సన్మానించారు.



ఎమ్మెల్యేకు రూ. 50 వేల చెక్కును అందజేస్తున్న రమాకాంత్‌రెడ్డి

# శనైశ్చరస్వామికి తిల,తైలా అభిషేక పూజలు

**బిజినేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :** నంది వడ్డేమాన్ గ్రామంలో శనివారం శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా.గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి అష్టోత్తర నామాలతో భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా తిల తైల అభిషేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరీత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు, జమ్మి, జిల్లేడు ఆకులతో స్వామి వారిని పూజించారని అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్‌రెడ్డి భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు ప్రత్యేక కోట కేటాయించాలి

◆ వికలాంగుల జిల్లా అధ్యక్షుడు ఎస్ భాను కుమార్

**పెబ్బేర్ జనవరి 25 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25 సందర్భంగా వనపర్తి జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు ఎస్.భాను కుమార్ (కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు ),శ్రీశైలం ( ఎన్పిఆర్డి పట్టణ అధ్యక్షులు), మధు (ఎన్ పీ ఆర్ డి జిల్లా వనపర్తి జిల్లా అధ్యక్షులు), ప్రభాకర్ శెట్టి (వి హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షులు) లను వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్స్ సంచిత్ గంగ్వార్ (లోకల్ బాడీస్ ),బి. వెంకటేశ్వర్లు రెవెన్యూ సన్మానించారు. వనపర్తి జిల్లా నూతన డి డబ్ల్యు ఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు కల్పించిన ఇందిరమ్మ ఇండ్ల విషయంలో 5 రిజర్వేషన్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ అరుంధతి, వెంకట స్వామి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులను సన్మానిస్తున్న అడిషనల్ కలెక్టర్లు

# ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ విడుదల చేయాలి

జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు

**పెబ్బేర్ జనవరి 25 ప్రభాతవార్త :** రైతులు ఖరీఫ్ వడ్ల ప్రభుత్వానికి అమ్మి వారాలు గడుస్తున్న ప్రభుత్వం హామీఇచ్చిన క్వింటాలుకు 500 బోనస్ అమోంట్ ఇంకా చాలా మంది రైతులకు అందలేదని ఆ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు పేర్కొన్నారు. మొదట్లో కొద్ది మందికి కాస్త త్వరగానే బోనస్ అమోంట్ విడుదల చేసిన తర్వాతకనుగోలు జరిపిన వడ్లకు బోనస్ విడుదల కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, తమకు బోనస్ అమోంట్ ఇస్తారో లేదో అనే సందేహం రైతుల్లో నెలకొందని కావున వెంటనే ప్రభుత్వ సన్న వడ్లకు ఇస్తామన్న బోనస్ అమోంట్ మొత్తం రైతులకు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మహిళా సమస్యల సాధన కోసం కృషి చేయాలి

**వనపర్తి టౌన్ జనవరి 25 ప్రభాతవార్త:** జిల్లాలో మహిళల సమస్యల సాధన కోసం కృషి చేయాలని డిఆర్డిఏ పిడి ఉమాదేవి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి డి ఆర్ డి ఏ కార్యాలయంలో భారతీయ మహిళా సమాఖ్య 2025 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, మహిళల సంక్షేమం అభివృద్ధికి పలు పథకాల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగస్వాములు కావాలని అన్నారు. మహిళల అణచివేతకు వ్యతిరేకంగా వారి హక్కుల రక్షణకై మహిళలను గ్రామ ప్రాంతాల్లో చైతన్యవంతులను చేయాలన్నారు. మహిళల పురోగతికి ప్రభుత్వం పక్షాన తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కృష్ణవేణి, గీత, వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, శిరీష నాయకులు శ్రీదేవి, జ్యోతి, పద్మ, తాటిపాముల దేవమ్మ, నీలమ్మ, సీపులి దేవమ్మ, కల్పన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోస్గికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక

**మద్దూర్, జనవరి 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నారాయణపేట జిల్లా కోస్గి మండల పరిధిలోని చంద్రవంచ గ్రామానికి నాలుగు పథకాలను ప్రారంభించడానికి వస్తున్నట్లు కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ యువ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఓటు ఒక ఆయుధం

**ఇటిక్యాల, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఓటు అనేది ఒక ఆయుధం అవుతుందని ఇందులో కూడా యువత కీలకం కావాలని తహశీల్దార్ నరేందర్,ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్ ప్రజలకు సూచించారు. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని ఇటిక్యాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు. ఉపాధ్యాయులు. తాహ సిల్దార్ కార్యాలయ సిబ్బంది. తాహసిల్దార్ నరేందర్ నేతృత్వంలో కార్యాలయం నుండి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ నరేందర్, ఏపీఎం కురుమన్న మాట్లాడుతూ ఓటు హక్కు నమోదు కోసం అర్హత గల యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన వారంతా గ్రామాలలో గల బిఎల్ఓలకు దరఖాస్తులు చేసుకోవాలనిపిలుపునిచ్చారు. అనంతరంఅందరితో కలిసి భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసం. మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయం, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని తాహసిల్దార్ నరేందర్ అందరితోకలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆర్ఐలు భీమ్‌సేన్ రావు. మదన్ మోహన్, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సురేష్, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయడమే ముఖ్య ఉద్దేశం

◆ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

◆ ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**వనపర్తి టౌన్ జనవరి 25 ప్రభాతవార్త:** దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయడమే భారత ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మర్రికుంటలోని గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నుంచి నిర్వహించిన ర్యాలీని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐ డి ఓ సి సమావేశ మందిరంలో అందరు "భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో,మన దేశప్రజాస్వామ్య సంప్రదా యాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభ వాన్ని నిలబెడతామని, మతం,జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము" అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మంచి సమాజాన్ని నిర్మించడానికి ఓటు హక్కు సామాన్యులకు వజ్రాయుధం లాగా పనిచేస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవడమే కాకుండా దానిని వినియోగించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో పేద, ధనిక, కులం,మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరికి భారతీయ ఎన్నికల కమిషన్ ఓటు హక్కు కల్పిస్తుందని, కాబట్టి 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 2.8 లక్షల ఓటర్లు ఉన్నారని, అందులో 50 శాతానికి పైగా మహిళ ఓటర్లు ఉన్నారని చెప్పారు. 2023, 2024 లో జిల్లాలోశాసనసభ, లోక్‌సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. లోక్సభ ఎన్నికల్లో వృద్ధులు వికలాంగులైన వారికి 205 మందికి హోం ఓటింగ్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల్లో సమర్థంగా విధులు నిర్వహించి, విజయవంతం చేయడానికి పనిచేసిన సిబ్బందిని ప్రశంసించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ఏర్పడిన నేపథ్యంలో, ఈ రోజును జాతీయ ఓటర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. యువ ఓటర్లను ప్రోత్సహించడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, అందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించడం ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఎన్నికల ప్రక్రియలో భాగం చేసేందుకు ఎన్నికల కమిషన్ స్వీప్ వంటి అనేక కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ ప్రతి సంవత్సరం రెండుసార్లు ప్రత్యేక రివిజన్ కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకొని మంచి సమాజ, దేశ నిర్మాణం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విలేజ్ ఇన్ పార్టనర్‌షిప్ సంస్థ ప్రతినిధి నాగేంద్ర స్వామి, ట్రాన్స్ జెండర్ రమ్యరెడ్డి, ఆర్డీఏ అధ్యక్షురాలు చిన్నమ్మ థమస్, విద్యార్థులు కూడా ఓటర్ల దినోత్సవం పై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఓటర్లకు, తొలిసారి ఓటరుగా నమోదైన యువ ఓటర్లకు వారికి, పాత్రికేయ, దివ్యాంగ ఓటర్లకు, మహిళా ఓటర్లకు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు అధికారులు సన్మానం చేశారు. శాసనసభ, లోక్సభ ఎన్నికల్లో ఉత్తమంగా పనిచేసిన ఏఆర్ఓ లకు, ఇతర సిబ్బందికి అదనపు కలెక్టర్లు ప్రశాంసా పత్రాలతో పాటు, మెమంటోలను ప్రదానం చేశారు. అదేవిధంగా, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్లు, విద్యార్థులు, ఇతర ఎన్నికల అధికారులు, వివిధ జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అధికారులు



ట్రాన్స్ జెండర్ ఓటర్లకు సన్మానం చేస్తున్న అధికారులు

# యాదయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలి

◆ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త:** సాధారణ మధ్యతరగతి జీవనంకొనసాగిస్తూ, తన కాలనీలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ధీటుగా ఉండాలనే సదుద్దేశంతో కాలనీవాసి కాంగ్రెస్ నాయకుడు యాదయ్య షూఅందించడం అభినందనీయం అని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణం లోని ప్రతి కాలనీలో యాదయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కాలనీలో మరో యాభై మంది యాదయ్యలు తయారు కావాలని పిలుపునిచ్చారు. జీవితంలో ఏది శాశ్వతం కాదు మంచిగా చదివిన చదువు ఒక్కటే శాశ్వతంగా మిగిలిపోతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత పాలమూరు లోని వార్డు నెంబర్ 11లో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చదివే విద్యార్థులకు కాలనీ వాసి యాదయ్య షూస్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏమైనా లోటుపాట్లు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వీలైనంతత్వరగా వాటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అధికారులకు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా నూతన తరగతి గదులను, ఇతర అభివృద్ధి పనులను కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏ ఒక్క విద్యార్థి కూడా ఈ పాఠశాల నుంచి డ్రాప్ అవుట్ కారాదని తెలిపారు. అంతకు ముందు పాఠశాల సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సిహ్మారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా,సియంఒ బాలుయాదవ్,ఎంఇఒ లక్ష్మణ్ సింగ్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు షూ అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య

# రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి

◆ బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు

**ఆత్మకూరు జనవరి 25 ప్రభాతవార్త:** దేశంలో కానీ రాష్ట్రంలో కానీ వెనుకబడిన తరగతుల వారికి సమాన అవకాశాలు దక్కాలంటే రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన ఆత్మకూరు మండల బీసీసమాజ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు తగు ప్రాధాన్యత కల్పించి జనాభా ప్రాతిపదికన సీతను కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వాతంత్రం సిద్ధించినప్పటి నుండి బీసీలకు రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామంటూ పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను పెంచడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల కనబరుస్తున్న ఆదరణను వెనుకబడిన తరగతుల వారు ఆసరాగా చేసుకుని రాజ్యాంగేతర శక్తిగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆత్మకూరు మండల బీసీ సమాజ్ అధ్యక్షులుగా ఆత్మకూరు పట్టణానికి చెందిన రమేష్ యాదవ్ మండల ఉపాధ్యక్షులుగా నాగన్న నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆత్మకూర్ మాజీ ఉప సర్పంచ్ గంగాధర్ మేదరి,నాగరాజు,గోపాల్,వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.



# రక్తదానం చేద్దాం.. ప్రాణాన్ని కాపాడుదాం

◆ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పుట్టినరోజు ఘనంగా జరుపుకుందాం: బిఆర్ఎస్ నాయకులు



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**జడ్చర్ల, జనవరి 25 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. శనివారం జడ్చర్ల లోని లక్ష్మారెడ్డి నివాసంలో వివిధ కార్మిక సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఫిబ్రవరి 3న లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రేమ్‌రంగా గార్డెన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం అందించేందుకు కార్య క్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి హాజరైన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మురళి, శ్రమశక్తి అవార్డ్ గ్రహీత చంద్ ఖాన్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘుపతిరెడ్డి, నాగిరెడ్డి,ఇంతియాజ్ ఖాన్,కార్మిక సంఘంఅధ్యక్షుడు శ్రీను యాదవ్, ప్లంబర్ సంఘం కార్యదర్శి విజయ్, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాజు, ఆటోయూనియన్ అధ్యక్షుడుఅజు, తాపీ మేస్త్రీల సంఘం నాయకులు చిగురి వెంకటేష్, వెంకట్ రమణ,కరాటే శ్రీను, పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిజ్ఞ

**ఉప్పునుంతల, జనవరి 25 ప్రభాతవార్త:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ లెవెల్ అధికారులు ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కేంద్రాల వద్ద అర్హులైన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు కేంద్రాల వద్ద బిఎల్ఓలు అందుబాటులో ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు శ్రీదేవి, అనంత సునీత, ఓటర్లు పాల్గొన్నారు.



# రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన ఆరేపల్లి ఆనంద్

**ఆత్మకూరు జనవరి 25 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ ఆరేపల్లి ఆనంద్ ఆదివారం రోజు ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. ఈ మేరకు ఆయన గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎన్ఎఫ్‌డి బి జాతీయ మత్యసంపద పథకం ద్వారా చేప పిల్లలపెంపకాన్ని కొనసాగిస్తూ ముదిరాజ్ కులస్తులకు జీవ నోపాధి కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలను గుర్తించి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రపతి అవార్డుకు ఎంపిక చేసినట్టుగా ఆరేపల్లి ఆనంద్ విలేకరులకు తెలిపారు. అందులో భాగంగానే గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు ఆరేపల్లి ఆనంద దంపతులను ఘనంగా సత్కరించి ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకునేందుకు సాధారణంగా పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చేప పిల్లల పెంపకం కోసం ప్రత్యేకంగా చెరువులు ఏర్పాటు చేసి చేప పిల్లల పెంపకంద్వారా మత్స్యకారులకు జీవనోపాధి కల్పించే విషయంలో తాను ఎంతగానో కష్టపడ్డారని ఈ విషయాన్ని జిల్లా మత్స్యశాఖ గుర్తించడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.



రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన ఆరేపల్లి ఆనంద్

# నేడు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం

**ఉప్పునుంతల, జనవరి 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలు మండలంలో విజయవంతంగా సాగాయి. గతంలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ, కుల గణన లో పెట్టుకున్న అర్జీలను పరిగణనలోకి తీసుకున్నారు. మండలంలో నిర్వహించిన గ్రామసభలలో వచ్చిన అర్జీలు, గతంలో అధికారులు నిర్ధారించిన లబ్ధిదారులు నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలు శ్రీకారం లో అర్హులైన లబ్ధిదారులు లబ్ధి పొందనున్నారు. ఇటీవల మండల లంలోని 27 గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభల లో ప్రజల నుంచి నాలుగు సంక్షేమ పథకాల కోసం 3012 అర్జీలు వచ్చినట్లు ఎంపిడిఓ మోహన్ లాల్ వివరించారు.రైతు భరోసా కింద 5మంది, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్నికి సంబంధించి 1060 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 84, రేషన్ కార్డుల కోసం 1863 దరఖాస్తు లు పెట్టుకున్నట్లు ఎంపీడీఓ మోహన్ లాల్ తెలిపారు. నేడు గతంలో ప్రజాపాలన గ్రామసభలో పెట్టుకున్న అర్జీలను పరిశీలన చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు.వారు సంక్షేమ పథకాలను అందుకోనున్నారు.

# 31 వరకు రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ

మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్

**ఉప్పునుంతల, జనవరి 25 ప్రభాతవార్త:** వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం యాసంగి 2024,25 సంవత్సరంనకు గాను 1.1.2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పుస్తకం గల రైతులు దరఖాస్తులు ఈనెల 31 వరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయఅధికారి రమేష్ తెలిపారు. దరఖాస్తు దారుడు పట్టాదారు పాస్ పుస్తకం డిజిటల్ సంతకం అయినా జిరాక్స్ కాపీ,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్,పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారాన్ని క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న విస్తీర్ణ అధికారులకుదరఖాస్తులను అందజేయాలని రైతులకు సూచించారు.గతంలో పెట్టుబడి సాయం వచ్చిన రైతుల బ్యాంక్ అకౌంట్ నెంబరు మార్పులు ఉంటే, బ్యాంక్ అకౌంట్ నెంబరు మార్పు కావాల్సిన రైతులు దరఖాస్తు ఫారం పూర్తి చేసి క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక కేంద్రాల వద్ద దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఏఓ తెలిపారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

**పెబ్బేరు జనవరి 25 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో జనవరి 25 ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు జాతీయ ఓట్ల దినోత్సవం పురస్కరించుకొని, విద్యార్థులకు ఓటర్ల నమోదు ప్రక్రియ ఔన్నత్యాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు వివరించడం జరిగింది. భారతదేశంలో ఎన్నికల సంఘాన్ని, 25 జనవరి 1950 తేదీన ఏర్పరిచారు. ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీని జాతీయ నియోజకవర్గదినోత్సవంగా పాటిస్తారు. దేశంలోనియువజనులు, కులం,మతం, జాతి,వర్గం, భాష ,ప్రాంతం అతీతంగా ఓటర్లుగా నమోదై,దేశ రాజకీయ ప్రక్రియలో క్రియాశీలకంగా పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తుంది.18 సంవత్సరాలపూర్తి అయిన వయోజనులు స్త్రీ, పురుషులు అందరూ కూడా ఓటర్‌గా నమోదు చేసుకోవాలి అని తెలియ జేశారు. దేశ నిర్మాణం,భవిష్యత్తు బాగుండాలంటే, ప్రజాస్వా మ్యం వర్ధిల్లాలి ,ప్రజాస్వామ్యం బాగుండాలంటే యువతీ యువ కులు బాధ్యతగా మంచి నాయకులను ఓట్లు వేసి ఎన్నుకోవాలి, బాధ్యతగా ఓట్లు వేయాలంటే,అందరూ తమ విధిగా ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి అని పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్, సిబ్బంది, రెవిన్యూ డిపార్ట్మెంట్ ఆర్ఐ,సిబ్బంది, డిగ్రీ కళాశాలఅధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, జనవరి 25 ప్రభాతవార్త:** ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ప్రమీల పిలుపునిచ్చారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఘనంగా ఓటర్ల దినోత్సవం జరుపుకున్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రమీలమాట్లాడుతూ దేశ రాజకీయాలకు ఓటు కీలకమని, రాజ్యాలు ఏళ్ల లాంటే ఓటు కీలకమని,తమ ఓటు ద్వారానే రాష్ట్ర,దేశాన్ని పరిపాలించే హక్కు కల్పించే ప్రాధాన్యత ఓటుకు ఉందని, మీ హక్కులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రమీల సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తో పాటు ఉపతహసీల్దార్ కేశవ్,సీనియర్ అసిస్టెంట్ బాల్‌రాం నాయక్,అర్ఐ సుజాత,సిబ్బంది రమణమ్మ,శివ, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు, జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శిపాపిశెట్టి కుమారస్వామి,మండల ప్రజలు పాల్గొన్నారు.

**ఆత్మకూరు జనవరి 25 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం రోజు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి విద్యార్థులు ప్రదర్శన నిర్వహించి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోగా మండలంలోని అందించర్ల గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఆత్మకూర్ ఎంపీడీఓ శ్రీ రామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు తప్పకుండా హాజరుకావాలని ఆయన సూచించారు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన జాతీయ ఓటరు దినోత్సవానికి విద్యార్థులు గ్రామానికిచెందిన పలువురు ప్రముఖులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

**మద్దూర్, జనవరి 25 ప్రభాతవార్త:** జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా మద్దూరులో శనివారం తహసిల్దార్ కార్యాలయం నుంచి ప్రభుత్వ పాఠశాలవిద్యార్థులచే స్థానిక తహసిల్దార్ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ అమరేందర్ పాత బస్టాండ్‌లో మాట్లాడుతూ ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది, అంగన్వాడికార్యకర్త విజయలక్ష్మి,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు ఓటరు చేతిలో..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాముఖ్యతను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా ఇటీవలే ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజ్, పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థులతో పాటు గత ఎన్నికలలో కష్టపడి పని చేసిన జిల్లా అధికారులు, ఉద్యోగులు సిబ్బందికీ కలెక్టర్ ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే 90 ఏళ్లు పైబడిన సీనియర్ ఓటర్లను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న యువతి, యువకులకు కలెక్టర్ ఓటరు గుర్తింపు కార్డులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిప్యూటీ సీఈవో జ్యోతి, డిఆర్డిఓ మొగులప్ప, డిఎస్‌పి నల్లపు లింగయ్య, డిఇఓ గోవిందరాజులు, సీ సెక్షన్ అధికారులు అఖిల ప్రసన్న, సిఐ శివశంకర్, తహసిల్దార్ అమరేంద్ర, కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు సునీత, భోగీశ్వర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సరోజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు సంక్షేమ పథకాలు అందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు.

## విచారణ పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఫైల్‌లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు. నేరస్తులకు శిక్ష పడేందుకు కృషిచేసిన కోర్టు మానిటరింగ్ అధికారిణీలు ఉమెన్ ఎస్సైలు బి.సుజాత, అరుణ, కోర్టు లైసన్ అధికారులు బి. నాగిరెడ్డి, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అబ్దుల్ ముజీబ్, కె. కృష్ణయ్య యాదవ్, యాసిన్ లకు ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్బి డీఎస్పీ రమణారెడ్డి పాల్గొన్నారు.

## పాలమూరు నుంచే శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

నేడు సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కోసం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం పలు విడతల్లో రూ.5 లక్షలు సర్కార్ ఇవ్వనుంది. అయితే నియోజకవర్గానికి 3500 ఇండ్లు అందజేస్తామని ఇప్పటికే సీఎం రేవంతరెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే.

## జాగిలాలతో పోలీసుల తనిఖీ

**నారాయణపేట టౌన్, జనవరి 25 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందం, పోలీస్ జాగిలలతో నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో, జిల్లా కోర్టు, జనసామర్థం గల ప్రదేశాలలో బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు, వాహనాలు ఏమైనా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా డీఎస్పీ ఎన్. లింగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గణతంత్ర దినోత్సవానికి పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో ఏర్పాట్లు పూర్తి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో ఆదివారం జరగనున్న గణతంత్ర దినోత్సవానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్నందున ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ విషయంలో జాతీయ పతాకావిష్కరణ మొదలుకొని సభావేదిక, సభాస్థలి, ఆవరణలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే గణతంత్ర దినోత్సవానికి వచ్చే వీఐపీలు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలు, మీడియా ప్రతినిధులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటితో పాటు కుర్చీలు, టెంట్లతో పాటు అన్ని సదుపాయాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చేందుకు, వెళ్ళేందుకు వేర్వేరుగా దారులు ఏర్పాటు చేసి బ్యారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం సభావేదిక అలంకరణతో పాటు ఆయా విషయాలను అధికారులతో చర్చించి పలు సూచనలు సలహాలు జిల్లా కలెక్టర్ అందజేశారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్

**గద్వాల జనవరి 25 ప్రభాతవార్త :** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని జిల్లా అధికారులు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ప్రతిజ్ఞ గావించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగరావు, ఏ ఓ వీరభద్రప్ప స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి జన్మదిన వేడుకలు

**భూత్పూర్, జనవరి 25, ప్రభాతవార్త :** భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో కేసిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ చౌరస్తాలో కార్యకర్తలు, నాయకులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్‌కట్ చేసి పరస్పరం స్వీట్లు పంచిపెట్టారు. కేఎస్ఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల యువజన కాంగ్రెస్‌అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, మండలకాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులుతో పాటునాయకులు హరియానాయక్, సంజీవరెడ్డి, మంగళి వెంకటనారాయణ, అనుప అంజనేయులు, సాయి యాదవ్, టీవీ రెడ్డి, దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, మొల్గర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**కేసిరెడ్డిని సన్మానించిన భూత్పూర్ మండల జర్నలిస్టులు**

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని భూత్పూర్ మండల జర్నలిస్టులు భూత్పూర్ పట్టణ కేంద్రంలో పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో గొడుగు వెంకటయ్య(వార్త), వెంకటేశ్వర్‌రావు(సాక్షి), శంకర్ నాయక్(ఆంధ్రజ్యోతి), అర్వ విజయ్‌కుమార్(ఆంధ్రప్రభ), మొహ్మద్ జహంగీర్(మనం దినపత్రిక) తదితరులు కేసిరెడ్డి సన్మానించి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు.



# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

### ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేద్దాం : విద్యా కమిటీ రాష్ట్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్



మాట్లాడుతున్న విద్యా కమిటీ రాష్ట్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్

**కల్వకుర్తి, జనవరి 25 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని, సంఘానికి మన వంతు సహాయ సహకారాలు అందించాలని విద్యా కమిటీ రాష్ట్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ కోరారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సమిష్టిగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు కొండూరు గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన ఆర్యవైశ్య కల్వకుర్తి పట్టణ, మండల, మహిళ, యువజన విభాగం నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వ్యాపారంతో పాటు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా రాబోయే రోజుల్లో పోటీలో ఉంటానన్నారు. ప్రధాన లక్ష్యం నాణ్యమైన విద్య, వైద్యం ఆర్యవైశ్యులకు అందించాలనే సంకల్పంతో తాను ప్రయత్నిస్తున్నట్లు మిడిదొడ్డి శ్యామసుందర్ తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మహాసభ రాష్ట్ర కార్యదర్శి విసన కర్రల చంద్రకుమార్, నాగర్ కర్నూలు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, కోశాధికారి శివ జగదీశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాసులు, అదనపు ప్రధానకార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, వంగూరు అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, వెల్దండఅధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, లక్ష్మినారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్‌లు ఉన్నారు.

**అట్టహాసంగా ప్రమాణ స్వీకారం:** కల్వకుర్తి మండల పట్టణ మహిళా యువజన విభాగం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షునిగా గంధం ప్రసాద్, కార్యదర్శిగా జూలూరు వెంకటేష్, కోశాధికారిగా ఆకుతోట రవి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొండూరు కృష్ణయ్యలను మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డిశ్యాంసుందర్ ప్రమాణస్వీకారం చేయించారు. పట్టణ మహాసభ అధ్యక్షునిగా వాసాశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సంబు ముత్యాలు, కోశాధికారిగా జూలూరు వీరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గార్లపాటి శ్రీనివాస్‌లతో జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. మహిళా విభాగం అధ్యక్షురాలుగా మౌనిక, ప్రధాన కార్యదర్శిగా రాణి, కోశాధికారిగా రమాదేవిలతో జిల్లా ప్రధాన కార్యదర్శికలిమిచెర్ల రమేష్ ప్రమాణ స్వీకారంచేయించారు. యువజన విభాగం అధ్యక్షునిగా సంబు తరుణ్, ప్రధాన కార్యదర్శిగా గిరిబాబు, కోశాధికారిగా రేవంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నితిన్ కుమార్‌లతో జిల్లా కోశాధికారి శివ జగదీశ్వర్ ప్రమాణస్వీకారం చేయించారు. వారితోపాటు వారి కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంఘం నాయకులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, వైశ్యుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం ఇచ్చి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప, వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



పట్టణ అధ్యక్షులు వాస చంద్రశేఖర్‌కు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

# ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 25 ప్రభాతవార్త:** అర్హత ఉన్న ప్రతి యువతీ, యువకులు తప్పకుండా తమకు సంబంధించి ఓటు హక్కును నమోదు చేసుకొని ఎన్నికల సమయంలో ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ మైదానంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక మొత్తంలో హాజరైన ఈ కార్యక్రమంలో అందరి చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ పట్టణంలోని రహదారుల గుండా అంబేద్కర్ చౌక్ దాకా జిల్లా అధికారులు పోలీసు అధికారులు పట్టణ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు ర్యాలీలో పాల్గొని ప్లకార్డులు చేతబట్టి మన ఓటు-మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి పౌరుడి హక్కే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశ భవిష్యత్తు రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరునుఓటర్‌గా నమోదు చేయించుకుని, ఈ హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే అవకాశాన్ని పొందుతారు. ఓటరుగా



అధికారులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

నమోదు చేసుకునేందుకు యువతీ, యువకులు 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని...వారు తప్పకుండా ఓటు వేసేందుకు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు వేయడం బరువుగా కాకుండా బాధ్యతగా తీసుకొని మంచి సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోజిల్లా అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవసహాయం, జిల్లాలోని ప్రధాన అధికారులు, సిబ్బందితో తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఓటర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారందరితో ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేసేందుకు 25జనవరి 2011 నుంచి జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ఓటు హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన వజ్రాయుధమని దీని ద్వారా ఓటర్లు తమకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకునేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ఏ.వో చంద్రశేఖర్, డిఆర్డిఏ పిడి ఓబులేసు, ఎస్ డి సి అరుణ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి పేరు తీసుకురావాలి

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కుతున్న ఎమ్మెల్యే

**కొత్తకోట జనవరి 25 ప్రభాతవార్త :** విద్యార్థులు మంచి చదువులు చదువుకొని గ్రామానికి సమాజానికి పేరు ప్రఖ్యతలు తీసుకురావాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొత్తకోట మండలం ఆమడబాకుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం తయారు చేయించిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా ఎమ్మెల్యే అందజేశారు. అలాగే కోజెంట్ కంపెనీ సహకారంతో వివిధ గ్రామాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్‌మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా, పాఠ్యపుస్తకాల నుండి క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ క్లాసులకు అనుసంధానమయ్యేలా నిపుణులైన అధ్యాపకులతో తన సొంత నిధులు 20లక్షల రూపాయలు కేటాయించి స్టడీ మెటీరియల్ తయారు చేయించడం జరిగిందని అన్నారు. ఈ స్టడీ మెటీరియల్‌ను అమడబాకులలోని పాఠశాలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని 10 తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వివిధ గ్రామాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులను ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొజెంట్ కంపెనీ వారితో మాట్లాడి, వారి సహకారంతో విద్యార్థులకు సైకిల్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు, విద్యనే తలరాతలను మారుస్తుందని, విద్యార్థులు మంచిగా చదువుకుని తమ తల్లిదండ్రులతో పాటు తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్, జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయోజ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, చర్లపల్లి శేఖర్‌రెడ్డి, మిషేక్, సుభాష్, క్రాంతి, ముస్తఫా, ఆమడబాకుల మన్యం తదితరులు పాల్గొన్నారు.

## మడేలయ దేవాలయ నిర్మాణానికి విరాళం

**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ వీర మహేశ్వర మడేలయ దేవాలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుగుడు రాజు రూ.50 వేలను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా తిరుగుడు రాజు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణాన్ని నాణ్యతగా త్వరగా నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షులు జి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఆర్యరమేష్, యాదగిరి, దశరథం, కాశయ్య, భారత్, సైదులు, కృష్ణయ్య, మహేష్, మల్లేష్, వెంకట్‌నారి, వెంకటేష్, సందీప్ తదితరులు ఉన్నారు.

## ఊర్కొండపేట అంజన్న జాతర ప్రారంభం

### భక్తులతో కిటకిటలాడిన ఆంజనేయస్వామి ఆలయం



బండ్లు తిరిగే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**ఊర్కొండ, జనవరి25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ ప్రారంభమయ్యాయి. శనివారం ఊర్కొండపేట గ్రామంలో అర్చకుల ఇంటి నుండి స్వామివారి మూలవిరాట్‌ను పల్లకిలో గ్రామ వీధుల వెంబడి ఊరేగింపుగా బయలుదేరి దేవాలయం చేరుకొని స్వామి వారికీ అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యుల, నాయకుల ఆధ్వర్యంలో ధ్వజారోజం చేసి తదనంతరం ఆలయ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి జెండా ఊపి బండ్లు తిరిగే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు తమ వాహనాలనుదేవాలయం చుట్టూ తిప్పి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కాంగ్రెస్ నాయకులు, వెంకటయ్యగౌడ్, రమేష్ నాయక్, తిరుపతి రెడ్డి, అబ్దుల్‌సమీ, వహీదోద్దీన్, మనోహర్ రెడ్డి, ఆదినారాయణ, శ్యామ్ సుందర్ రెడ్డి అయూబ్ పాషా, నర్సి రెడ్డి, శేఖర్ రెడ్డి, గోపాల్, ఆలయ అధికారులు మారుతిరావు, అర్చకులు దత్తాత్రేయ శర్మ, శ్రీనుశర్మ, ప్రవీణ్ శర్మ, మహేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో అభయుడిని దర్శించుకున్న డిఎస్పీ

**ఊర్కొండ, జనవరి25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊర్కొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా డిఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొని అభయుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డీఎస్పీని శాలువాలతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బ్రహ్మోత్సవాల్లో ఆలయం చుట్టూ బండ్లు తిరిగే మార్గాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున, ఎస్సైలు విరబాబు, మహేందర్, ఈఓ సత్యచంద్ర రెడ్డి, ఆలయ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, పాలక మండలి సభ్యులు, నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



డీఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం

## విస్తృతంగా ఎక్సైజ్ దాడులు

### -300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** ఎక్సైజ్ శాఖ నిర్వహిస్తున్న, నాటు సారా నిర్మూలనలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కల్వకుర్తి ఎక్సైజ్, మహబూబ్‌నగర్ టాస్క్‌ఫోర్స్ కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ జే.వెంకట్ రెడ్డి, డిటిఎఫ్ సీఐ కవితారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్త తండా, రాచూరు తాండ, కల్మిరాళ్ల తండా, క్రషర్ మిషన్ తండాలో సారా తయారీ విక్రయ కేంద్రాలపై నిర్వహిం చిన దాడుల్లో సుమారు 300 లీటర్ల బెల్లం పానకం గుర్తించి ధ్వంసం చేసి, నాలుగు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్ రెడ్డి మాట్లా డుతూ సారాతయారు చేసిన, విక్రయించిన కేసులు నమోదు చేస్తామని, ఫిబ్రవరి 15వ తేదీ వరకు జరిగే స్పెషల్ డ్రైవ్ లో నేర చరిత్ర కలిగిన వారిని బైండోవర్ చేయడం జరుగుతుంది, బైండోవర్ ఉల్లంఘించిన వారికి ఒక్క లక్ష రూపాయల జరిమానా, చెల్లించని పక్షంలోఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధించబడుతుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

**నారాయణపేట టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను శనివారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో డీఎస్పీ ఎన్. లింగయ్య పోలీసు అధికారులతో కలిసి పరిశీలించి గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అవసరమైన నీరు, తదితర ఏర్పాట్లను ఏర్పాటు చేయాలని, సాయుధ పోలీస్ బలగాల పరేడ్‌ను, పరేడ్ గ్రౌండ్లో బందోబస్తు ఏర్పాట్ల పై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ శివ శంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సై వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బ్యాట్మెంటన్ క్రీడల్లో కోటకొండ విద్యార్థి ప్రతిభ



**నారాయణపేట టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ క్రీడలు జరిగాయి. అదే కళాశాలలో చదువుతున్న నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన ఎం. కిరణ్ రెండవ విజేతగా నిలిచాడు. జిల్లాస్థాయి క్రీడల్లో విజయం సాధించడం పట్ల మండల ప్రజలు, గ్రామ పెద్దలు అభినందించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించి గ్రామానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు భరోసా

◆ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీలో గల తుంకి బండ తండాకు చెందిన వద్యావత్ కిషన్ నాయక్‌కు మంజూరైన రూ.46వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశవల్ల కృష్ణ, వడ్డెర సంఘం తాలూకా అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కేశమల్ల చంద్రశేఖర్ కాటిక మహేష్, నందు, రఘు, అనిల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## యువత ఓటు హక్కును కలిగి ఉండాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 25 ప్రభాతవార్త:** అర్హత ఉన్న ప్రతి యువతి యువకులు, తప్పకుండా ఓటు హక్కును నమోదు చేసుకొని ఎన్నికల సమయంలో తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసిల్దార్ కార్తీక్‌కుమార్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా శనివారం వివిధ పాఠశాలలు, కళాశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై చేరుకొని వారి చేత తహసీల్దార్ కార్తీక్‌కుమార్ ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం గలమన భారత దేశంలో ఓటు హక్కుతో మంచి పాలనను అందించే ప్రభుత్వాలు ఎంచుకునే అవకాశం ఉన్నదన్నారు. కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, డిటి శ్రీనివాస్, ఎంఈఓ చంద్రుడు, మోడల్ ప్రిన్సిపాల్‌శ్రీధర్, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, ఆర్ఐ శంకర్, జి హెచ్‌ఎం రవీందర్ నాయక్, ఎర్ర శ్రీనుముదిరాజ్, పుల్లయ్య, హమిద్‌తో పాటు వివిధ పాఠశాలలుకళాశాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు

**నారాయణపేట టౌన్, జనవరి 25 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల తాసిల్దార్ దయాకర్ రెడ్డిని శనివారం బీసీ సేన రాష్ట్ర కార్యదర్శి జి .వి. రావు, భీష్మరాజ్ ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి పెద్దింటి వెంకటేష్‌తదితరనాయకులు శాలువాతో సన్మానించారు. అనంతరం తహసిల్దార్ తో మాట్లాడుతూ దామరగిద్ద మండలంలో ప్రజాదరణ పొంది మంచి గుర్తింపుని పొందాలన్నారు. సన్మానించిన వారిలో మోహన్ తదితరులు ఉన్నారు.